హిందూపురం ఎంపీ అభ్యర్థిగా 'బికె'

ప్రజాశక్తి-అనంతపురం

టిడిపి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా బికె.పార్థసారథిని ఆ పారీట అధిష్టానం ఖరారు చేసింది. బికె.పార్థసారధి గతంలోనూ పార్లమెంట్ సభ్యుడిగా పనిచేశారు. 1999లో ఆయన హిందూపురం పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ తరువాత 2004లో ఇదే స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసి ఓటమి చెందారు. ఆ తరువాత నుంచి ఆయన పెనుకొండ అసెంబ్లీ నుంచి పోటీ చేస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో అసెంబ్లీ స్థానం నుంచి తప్పించి తిరిగి పార్లమెంటు బరిలో దింపేందుకు టిడిపి సిద్ధమైంది. కురుబ సామాజిక తరగతి అధికంగానున్న ఈ ప్రాంతంలో ఈయనకు టికెట్టు ఇవ్వడం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని టిడిపి భావిస్తోంది.

యువనేతల పయనమెటు..?

◆ జెసి.పవన్, పరిటాల శ్రీరామ్‌కు అవకాశం లేనట్టేనా..! ◆ పోటీకి ఖరారవ్వని స్థానాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఒకప్పుడు అనంతపురం జిల్లా రాజకీయాలను శాసించిన కుటుంబాలు. ఒకరు కాంగ్రెస్ తరుపున అయితే.. మరొకరు టిడిపి తరుపున జిల్లా రాజకీయాల్లో తమదైన ముద్రను వేశారు. ప్రస్తుతం ఆ ఇద్దరు నేతల కుమారుల రాజకీయ పయనమెటు అన్నది ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

జెసి.దివాకర్‌రెడ్డి



జెసి.పవన్‌కుమార్‌రెడ్డి

జెసి.దివాకర్‌రెడ్డి.. జిల్లాలో ఒకప్పుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. కాంగ్రెస్ పార్టీలో 1983 నుంచి 2019 వరకు సీనియర్ రాజకీయ నాయకుడిగా ఆయనకు ప్రత్యేకమైన స్థానముంది. 2014లో రాష్ట్ర విభజన ముందు వరకు కాంగ్రెస్ పార్టీలో ఆయన ఉన్నారు. ఆరుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. మంత్రి పదవులూ చేపట్టారు. 2014లో రాష్ట్ర విభజన తరువాత కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరారు. అనంతపురం పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొందారు. ఓటమన్నది ఎరుగకుండా విజయం సాధిస్తూ వచ్చారు. 2019లో వయసు రిత్యా ఆయన ఎన్నికల బరిలో నుంచి తప్పుకుని ఆయన కుమారుడు జెసి.పవన్‌కుమార్‌రెడ్డికి అవకాశం కల్పించారు. పవన్‌కుమార్ రెడ్డి ఎదుర్కొన్న తొలి ఎన్నికలోనే ఓటమిని చవిచూశారు. ఆ తరువాత కొంత కాలంలో రాజకీయంగా క్రియాశీలకంగా ఉన్నారు. గడిచిన రెండేళ్లుగా రాజకీయ కార్యకలాపాల్లో చాలా తక్కువగానే పాల్గొంటూ వస్తున్నారు. ఇక ఈ ఎన్నికల్లోనైనా చురుగ్గా పాల్గొని ఏదోక స్థానం నుంచి బరిలో నిలుస్తారని అందరూ భావించారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే టిక్కెట్లను ఖరారు చేసింది. అనంతపురం పార్లమెంటు, అనంతపురం అర్బన్, గుంతకల్లు నియోజక వర్గాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈ మూడింటిలోనూ ఏ మేరకు ఆయనకు అవకాశం లభిస్తుందన్న దానిపై సందేహాలైతే నెలకొన్నాయి. టిక్కెట్టు లేకపోతే ఆయన రాజకీయ భవితవ్యం ఏ రకంగా ఉండనుందన్నది రాజకీయవర్గాల్లో నడుస్తున్న చర్చ.

పరిటాల రవీంద్ర

పరిటాల శ్రీరామ్

పరిటాల రవీంద్ర.... ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీలో పరిటాల రవీంద్ర పేరు ప్రముఖంగా విన్పిస్తుంది. జిల్లాలోనే కాకుండా ఈయన రాష్ట్ర స్థాయి రాజకీయాల్లోనూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. 1991లో నక్సల్‌బరీ ఉద్యమం నుంచి బయటకొచ్చి తెలుగుదేశం పార్టీలో చేరారు. 90వ దశకమంతా జిల్లా రాజకీయ చరిత్రలో ఈయన హవానే కొనసాగింది. జిల్లా రాజకీయాలను ఒక రకంగా ఆయన శాసించారనే చెప్పాలి. 2005లో ఆయన మృతి తరువాత ఆయన సతీమణి పరిటాల సునీత రాజకీయాల్లోకి వచ్చారు. 2019 ఎన్నికల్లో ఆమె తప్పుకుని కుమారుడు పరిటాల శ్రీరామ్‌ను రాప్తాడు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయించారు. ఈ ఎన్నికల్లో శ్రీరామ్ ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటూ వచ్చారు. ధర్మవరం నియోజకవర్గంలో 2019 ఎన్నికల అనంతరం అక్కడి నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన గోనుగుంట్ల సూర్యనారాయణ బిజెపిలోకి వెళ్లారు. ఆయన బిజెపిలోకి వెళ్లగానే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ధర్మవరం నియోజకవర్గం బాధ్యతలను పరిటాల శ్రీరామ్‌కు అప్పగించారు. అప్పటి నుంచి శ్రీరామ్ ధర్మవరం టిడిపిని ముందుండి నడిపించారు. ఇప్పుడు కూడా నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా శ్రీరామ్ ఉన్నారు. కాగా పొత్తుల్లో భాగంగా ఆ స్థానాన్ని బిజెపికి కేటాయించారు. దీంతో పరిటాల శ్రీరామ్‌కు పోటీ చేసే అవకాశం లేకుండాపోయింది. ముందు పోటీచేసిన రాప్తాడు స్థానంలో పరిటాల సునీత పేరును ఇప్పటికే టిడిపి అధిష్టానం ప్రకటించింది. ఈ పరిస్థితుల్లో శ్రీరామ్‌కు ఎక్కడి నుంచి పోటీ చేసే అవకాశం లేకుండాపోయింది. ధర్మవరం టిక్కెట్టు ఇవ్వాలని ఆ పార్టీ నాయకులు ఒకవైపు నిరసనలు కొనసాగిస్తూనే ఉన్నారు. అయితే అధిష్టానం నిర్ణయంలో ఎటువంటి మార్పు కనిపించడం లేదు. ఈ క్రమంలో పరిటాల శ్రీరామ్ రాజకీయ పయనం ఏ రకంగా ఉంటుందన్న చర్చ నడుస్తోంది.

కరువు మండలాలపై దృష్టి సారించండి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

కరువు మండలాలలో తాగునీరు, ఉపాధి హామీ పనుల కల్పనపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జోహర్ రెడ్డి ఆయా జిల్లా కలెక్టర్లు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ తాగునీటి పథకాలన్నీ సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బోర్లు ఇతర మంచినీటి పథకాలకు మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి టాంకర్ల ద్వారా ప్రతిరోజు నీటి సరఫరా చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. వచ్చే జూన్ నెలాఖరు వరకు ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. అందుకు నిధులు అవసరమని సుమారు రూ. 8 కోట్లు కేటాయించాలని కోరారు. జిల్లాలో 21 కరువు మండలాలుగా గుర్తించడం జరిగిందని అన్నారు. హిందూపురం మున్సిపాలిటీ పెనుకొండ, మడకశిర తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ విజయేంద్ర ప్రసాద్, వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ వెంకటనారాయణ, పశుసంవర్ధక శాఖ ఏడీ శుభదాస్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

మడకశిర : మండలంలోని జిల్లెడగుంట గ్రామానికి చెందిన కొందరు టిడిపి నాయకులు వైసిపిలో చేరినట్లు చేసిన ప్రకటనలో వాస్తవం లేదని మాజీ ఎమ్మెల్యే ఈరన్న, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్ స్పష్టం చేశారు. వైసిపిలో చేరినట్లు ప్రకటించిన నారాయణప్ప, నరసయ్యగౌడ్ మాట్లాడుతూ తాము టిడిపిలోనే ఉన్నామని, తమను బలవంతంగా తీసుకెళ్లి వైసిపిలో చేరినట్లు పత్రికా ప్రకటన చేశారే తప్ప తాము ఏ పార్టీలోకి చేరలేదన్నారు. తాము ముందు నుంచి టిడిపిలోనే ఉన్నామన్నారు. అనంతరం వారు టిడిపి కండువా వేసుకొని తాము టిడిపిలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, అశ్వర్థామప్ప, ఆదినారాయణ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఈరన్న, అభ్యర్థి సునీల్ కుమార్ సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

అభివృద్ధికి మారుపేరు టిడిపి : సవితమ్మ

ప్రజాశక్తి-పెనుకొండ

అభివృద్ధి అంటేనే టీడీపీ, టీడీపీ అంటేనే అభివృద్ధి అని పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ఆమె శుక్రవారం పట్టణం లోని దర్గా వీధిలో ఇంటింటికీ వెళ్లి మినీమేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో సిఎం జగన్ అభివృద్ధి చేయక పోగా రాష్ట్రాన్ని సర్వ నిశనం చేశాడన్నారు. ముస్లిం, మైనారిటీల సంక్షేమ పథకాలు రద్దు చేశారన్నారు. కావున రాష్ట్ర అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సూర్యనారాయణ, శ్రీరాములు, బాబుల్‌రెడ్డి, త్రివేంద్ర, సుబ్రహ్మణ్యం, షౌకత్, దాదు, నజీర్, చంద్రకాంతమ్మ, పాల్గొన్నారు.

ప్రజలకు టిడిపి కరపత్రాలు పంపిణీ చేస్తున్న సవితమ్మ

40 వైసిపి కుటుంబాలు డిపిలో చేరిక

పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమందేపల్లికి చెందిన 40 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరగా సవితమ్మ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో శ్రీనివాసులు, ప్రతాప్, నవీన్, హరీష్, మనోహర్, బుల్లెట్ వెంకటేశులు, తేజ, నక్కలగుట్ట రామచంద్ర, రామకృష్ణ, కె.రామకృష్ణ, కె.సురేం ద్రాచారి, సి.జగన్నాథ్, చింతా కేశవ, సోమ శేఖర్, ఆచారి, హేమంత్ శీల, సుబ్బు ఓబులేసు, అమానుల్లా, జింక బాలు, ఆచారి సూరి, నారా యణాచారి, మల్లికార్జున, జింక నాగరాజు, గుడిపల్లి ఆంజనేయులు, రామంజి, బాబు, ఆదిరెడ్డి, గాజుల చంద్ర, అజయ్, తిరుమలేష్‌నాయక్, పద్మశాలి సుబ్రహ్మణ్యం, మంగళ మురళి, శ్రీనివాసులు, తేజ, గాజుల ఆంజనేయులు, గాజుల రామాంజనేయులు, వి.సోము, ఎస్.లక్ష్మీ నారాయణ, గాజుల హరీష్, వి.రమేష్‌ఉన్నారు.

సోమందేపల్లి : మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయతీలో సవితమ్మ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమెపై స్థానిక పార్టీ శ్రేణులు, ప్రజలు పూల వర్షం కురిపించి గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్లి మినీమేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఆమె వెంట నాయకులు వెంకటరమణ, బేల్దారి చంద్ర, డివి.ఆంజనేయులు, వెంకటేష్, భానుకీర్తి, తుంగోడు అశ్వత్థరెడ్డి, షబ్బీర్, ఇర్ఫాన్, శేషు ఉన్నారు.

కవితల పోటీలకు ఆహ్వానం

ప్రజాశక్తి-పెనుకొండ

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంత్యుత్స వాల సందర్భంగా డిహెచ్‌పిఎస్, జిల్లా రచయితల సం ఘం సంయుక్త ఆధ్వర్యంలో 'అంబేద్కరిజం, దళిత బహుజనతత్వం'పై కవితల పోటీలు-2024 నిర్వహిస్తున్నట్లు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్‌బాషా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన కవితలకు వరుసగా రూ. 5వేలు, రూ. 3 వేలు, రూ. 2 వేల నగదు బహుమతి అందజేసి, అంబేద్కర్ కవితా పురస్కారంతో సత్కరిస్తామన్నారు. అదేరోజు 133 మంది కవులను ప్రశంసాపత్రం, జ్ఞాపికతో సత్కరిస్తామన్నారు. కవితలు 25 పంక్తులకు మించకుండా రాయాల న్నారు. ఇదివరకూ ఎక్కడా ప్రచురణ కాలేదని హామీ పత్రం జతపరచాలన్నారు. ఎనికైన కవితలను జాబిలి మాసపత్రికలో ప్రచురిస్తామ న్నారు. కవితలను ప్రధాన కార్యదర్శి డా. శివన్న సెల్ నెంబర్ 94408 05955 వాట్సప్‌కు ఏప్రిల్ 5వ తేదీ లోపు పంపాలని చాంద్‌బాషా, దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు హనుమంతు కోరారు.

24న మూర్ఛ వైద్యశిబిరం

పెనుకొండ : జన విజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఘనగిరి విద్యానికేతన్ పాఠశాలలో ఉచిత మూర్ఛ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జెవివి జోన్ కన్వీనర్ ఇమ్రాన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ పెనుకొండ పరిసర ప్రాంత ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైసిపిలో చేరిన వారికి కండువా వేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

వైసిపిలో పలువురు చేరిక

పెనుకొండ : పట్టణంలోని మంత్రి ఉషశ్రీచరణ్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రొద్దం మండలంలోని రాచూరు గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. వార్డు మెంబర్ హరిజన నాగరాజు, ఈడిగ ఎల్లాద్రి, ఆంజనేయులు, ముత్యాలప్ప, కదిరప్ప, మారుతి టిడిపిని వీడి వైసిపిలో చేరగా మంత్రి కెవి.ఉషశ్రీచరణ్ వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

రొద్దం : మండలంలోని చెరుకూరు గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుజాతమ్మ ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై అవగాహ కార్యక్రమం నిర్వహించారు. అలాగే బ్యానర్ చేతపట్టి గ్రామంలో ర్యాలీ నిర్వశించారు. యోగా, బాలామృతం, పిల్లల బరువు, తదితర అంవాలపై ర్యాలీ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నాగమ్మ, విమల, ఆయా పార్వతమ్మ, పాల్గొన్నారు.

పార్థసారథికి ఎంపి టికెట్.. తెలుగుతమ్ముళ్ల సంబరాలు..

ప్రజాశక్తి-పెనుకొండ

టిడిపి అధిష్టానం హిందూపురం పార్లమెంటు కూటమి (టిడిపి, జనసేన, బిజెపి) అభ్యర్థిగా బికె. పార్థసారథిని ప్రకటించింది. దీంతో శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు, అభిమానులు బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. నాయకులు కేశవయ్య, జివిపి నాయుడు, చిన్నవెంకటరాముడు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బికె.పార్థసారథిని ఎంపి అభ్యర్థిగా ప్రకటించడం హర్షణీయమన్నారు. పార్థసారథిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రవిశంకర్, మండల కన్వీనర్లు సిద్దయ్య, నరహరి, లక్ష్మినారాయణరెడ్డి, హుజూ ర్, సుబ్బరాయుడు, గుట్టూరు నాగరాజు, రియాజ్, వరప్రసాద్, కొండాపురం శంకర్, బెల్లం శివశంకర్, బోయ గాయత్రి, నాగేంద్ర, అంద్రూస్, గోనిపేట వెంకటేష్, అశ్వర్థనారాయణ, అశ్వర్థ, దోని లక్ష్మినారాయణ, రాము, సాధిక్, దాదాబాషా, షీప్ ఫారం చంద్ర, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండలో పార్థ ఇంటి వద్ద అభిమానుల సంబరాలు

గోరంట్ల : హిందూపురం పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా బికె.పార్థసారథి పేరును అధిష్టానం ప్రకటించడంతో శుక్రవారం పట్టణంలో తెలుగుతమ్ముళ్లు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ కలిసికట్టుగా పని చేసి పార్థసారథిని ఎంపిగా అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్ర బాబుకు కానుకగా ఇస్తామని తెలిపారు. టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయడమే తమ ముందు ఉన్న కర్తవ్యమని తెలిపారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు కార్యదర్శి నరసింహు లు, మండల ప్రధాన కార్యదర్శి అశ్వత్థరెడ్డి, నాయకులు వేణు, జయరామ్, శ్రీనివాసులు, నీలకంఠారెడ్డి, మరెడ్డిపల్లి నరసింహులు, దాసయ్య, వెంకటరమణ, గంగాధర్, ఉమర్‌ఖాన్, బొబ్బిలి రామ్మోహన్, రెడ్డప్ప, బెల్లాలచెరువు చంద్ర, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ సమస్యలపై వైఖరిని ప్రకటించాలి

జలసాధన సమితి అధ్యక్షులు ధనాపురం వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై అన్ని రాజకీయపార్టీలు తమ వైఖరిని ప్రకటించాలని జలసాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్ లో జలసాధన సమితి ఆధ్వర్యంలో ప్రపంచ జలదినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జలసాధన సమితి అధ్యక్షులు ధనాపురం వెంకటరామిరెడ్డి, ప్రధాన వక్తలుగా చైతన్య గంగిరెడ్డి, ఒపిడిఆర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉమ్మడి అనంతపురం జిల్లాను రక్షించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని, తీవ్రమైన కరువు, రైతుల ఆత్మహత్యలు, వలసలతో అల్లాడిపోతున్న ఈ ప్రాంతానికి హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడమే పరిష్కార మార్గమని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాయలసీమ ప్రాజెక్టు లను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. హంద్రీ నీవా హెచ్ఎల్‌సి ప్రాజెక్టు 38 పనులను 365 జీవో ద్వారా రద్దు చేసి ఉమ్మడి అనంతపురం జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగైదు సంవత్సరాలుగా హంద్రీనీవా కాలువ ద్వారా నీరు వస్తున్నప్పటికీ కేవలం 150 చెరువులు మాత్రమే నింపారని, నిర్దేశించిన విధంగా జిల్లాలో 345000 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా తమ విధి విధానాలను ప్రకటిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు, ప్రాజెక్టు ల పరిస్థితులు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చిలమత్తూరు, గోరంట్ల మండలాలకు హంద్రీనీవా కాలువ ఏర్పాటు చేయాలన్నారు. పెన్నా, జయ మంగలి, చిత్రావతి తదితర నదులకు రెండు కిలోమీటర్లకు ఒక చెక్ డ్యాం నిర్మించి హంద్రీనీవా నీటితో నింపాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెండింగ్ లో ఉన్న భైరవానితిప్ప, పేరూరు, సోమరవాండ్లపల్లి, జిల్లేడు బండ, ముట్టాల, తోపుదుర్తి, దేవరకొండ తదితర ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సడ్లపల్లి చిదంబరెడ్డి, బీఎస్పీ శ్రీరాములు, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు రామకృష్ణ, జలసాధన సమితి సభ్యులు పరిగి నవీన్, మడకశిర రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, చైతన్య సంస్థ తిప్పేస్వామి, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జలసాధన సమితి అధ్యక్షులు ధనాపురం వెంకటరామిరెడ్డి

ఎన్నికల నిబంధనలు పాటించాలి

తనకల్లు : ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు కోరారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ శోభ సువర్ణమ్మ, ఎంపిడిఒ నరసింహులుకు శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనా కూడా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నిబంధనలను ఉల్లంఘించి వైఎస్సార్ జగనన్న భూరక్ష రాళ్లను పాతుతున్నారన్నారు. ఈవిషయంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, కుంచె నాగేంద్ర ప్రసాద్, కావడి ప్రవీణ్ కుమార్, తోట సరోజమ్మ పీజీ మల్లికార్జున, జెరిపిటి రవి శంకర్ నాయుడుచ ఉత్తన్న నాయక్, చిన్నప్పచ వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

కదిరి టౌన్ : రాష్ట్రాభివృద్ధి కోసం వైసీపీకి ఓటు వేసి అండగా నిలబడాలని వైసిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ కోరారు. శుక్రవారం కదిరి రూరల్ మండలం పరిధిలోని బ్రాహ్మణపల్లి పంచాయతీ మల్లయ్యగారిపల్లి, మల్లయ్యగారి పల్లి తండా, కొత్తపల్లి గ్రామాలలో స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి రాధాకృష్ణ నాయక్, ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్‌ఛార్జి లింగాల లోకేశ్వర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లింగాల మధుసూదన్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, సర్పంచి ఇర్షాద్, ఎంపిటీసీలు, సర్పంచులు, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

కొత్తచెరువు రూరల్: నాగిరెడ్డిపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన వైసిపి నాయకుడు లోకేష్ కుటుంబ సభ్యులను హిందూపురం వైసిపి పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ పరామర్శించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మహాలక్ష్మి సూరి, కుండ్ల కిష్టయ్య, ధను, వాల్మీకి శంకర్, వైసిపి నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'కందికుంట'కు క్లీన్‌చిట్

- ◆ తెలంగాణ హైకోర్టులో కేసుల కొట్టివేత
- ◆ కదిరిలో టిడిపి నేతల సంబరాలు
- ◆ కేసులపై తీర్పు వెలువరించమనే దమ్ము జగన్‌కు ఉందా.? : కందికుంట

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై ఉన్న అభియోగాలను కోర్టు కొట్టివేస్తూ శుక్రవారం నాడు తీర్పు వెలువరించింది. దీంతో ఆయనకు కోర్టు వివాదాల నుంచి క్లీన్‌చిట్ లభించినట్లు అయ్యింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కందికుంట వెంకటప్రసాద్‌పై బ్యాంకుల డిడిల కేసులో తెలంగాణ సిబిఐ కేసు నమోదు చేసింది. కందికుంట వెంకటప్రసాద్‌పై సీసీ నెంబర్ 2/2003, సీసీ నెంబర్ 33/2007లో ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జ్ ఫర్ సిబిఐ కేసెస్ హైదరాబాద్ కోర్టు విచారణ జరిపి ఐదు, ఏడు సంవత్సరాలు జైలును విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పులను సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టులో సిఆర్ఎల్ఎ 454/2016 సిఆర్ఎల్ఎ 1382/2017 ద్వారా కందికుంట అప్పీల్‌కు వెళ్లారు. తెలంగాణ హైకోర్టు 12/10/2018లో సిబిఐ కోర్టు విధించిన శిక్షను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అప్పటి నుంచి ఈ కేసుపై హైకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా తనపై నమోదు అయినటువంటి కేసులను విచారించి త్వరితగతన పూర్తి చేయాలని కందికుంట వెంకటప్రసాద్ అభ్యర్థన చేశారు. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు జస్టిస్ కె.లక్ష్మణ్ కేసుకు సంబంధించి విచారణ జరిపి కందికుంట వెంకటప్రసాద్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ శుక్రవారం తీర్పును వెలువరించారు. ఈ తీర్పుతో కదిరిలో టిడిపి శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ప్రధాన కూడళ్లలో బాణ సంచాపేల్చి వేడుకలు చేసుకున్నారు. రానున్న ఎన్నికల్లో కదిరి నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా కందికుంట వెంకటప్రసాద్ నామినేషన్ వేస్తారని ఆయన అభిమానులు తెలియజేశారు.

జగన్మోహన్‌రెడ్డికి ధైర్యం ఉందా..? : కందికుంట

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి ధైర్యముంటే ఆయనపైన నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో అప్పీల్ చేసుకోవాలని కందికుంట వెంకట ప్రసాద్ డిమాండ్ చేశారు. తెలంగాణ హైకోర్టు తనను నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించిన నేపథ్యంలో కందికుంట శుక్రవారం నాడు కదిరిలో విలేకరులతో మాట్లాడారు. తనపై నమోదైన రెండు కేసులను త్వరగా పరిష్కారం చేయాలని తెలంగాణ హైకోర్టులో అప్పీల్ చేశానని చెప్పారు. అందులో భాగంగా తెలంగాణ హైకోర్టు రెండు కేసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించడం హర్షణీయం అన్నారు. ఈ కేసులను బూచిగా చూపిస్తూ వైసిపి నాయకులు తనపై ఇష్టానుసారంగా విమర్శలు చేశారన్నారు. వారందరికీ ఈ తీర్పు చెప్పపెట్టులా నిలుస్తుందన్నారు. కడిగిన ముత్యంలో తాను కేసు నుంచి బయటకు వచ్చానని తెలియజేశారు. కష్టకాలంలో తనకు అండగా నిలిచిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, కదిరి నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలకు రుణపడి ఉంటానని తెలియజేశారు.

ఎన్నికల్లో పోటీకి మార్గం సుగుమం...!

కందికుంటపై కేసులు కొట్టివేస్తూ కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆయన కదిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తారని ఆయన అభిమానులు చెబుతున్నారు. ప్రస్తుతం టిడిపి అధిష్టానం కందికుంట భార్య కందికుంట యశోదమ్మను కదిరి అభ్యర్థిగా ప్రకటించింది. హైకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో కందికుంట వెంకటప్రసాద్ బరిలో నిలుస్తారా అన్నది మరికొద్ది రోజుల్లో తేలనుంది.

కందికుంట వెంకటప్రసాద్

టిడిపి మద్దతుదారులతో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

టిడిపి సంబరాలు

తనకల్లు : టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్‌పై ఉన్న జైలు శిక్షను రద్దు చేస్తూ కోర్టు తీర్పు ఇవ్వటంపై టిడిపి స్థానిక నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, తెలుగు యువత మండలాధ్యక్షులు కామిడి ప్రవీణ్ కుమార్, పీజీ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

కొత్తచెరువు రూరల్: పది పరీక్షల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన గణిత పరీక్ష జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తెలిపారు. జిల్లాలో రెండు డివిజన్లో 115 కేంద్రాలలో శుక్రవారం నిర్వహించిన గణిత పరీక్షకు మొత్తం25670 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 24, 285 మంది హాజరయ్యారన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

తనకల్లు: మండల పరిధిలోని ఈతోడులో నూతనంగా నిర్మిస్తున్న సీతారామ ఆలయానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త, వైసిపి నాయకులు ఎంజీ రెడ్డి విరాళం అందజేశారు. ఈ మేరకు రూ.1,00,116ల మొత్తాన్నిఎంజీ రెడ్డి టీమ్ సభ్యుడు సమరసింహ రెడ్డి చేత ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, పూజారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

50 కుటుంబాలు వైసీపీలో చేరిక

ఓబుళదేవరచెరువు : మండల పరిధిలోని ఇగాజుకుంట్లపల్లి గ్రామం లో 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి పుట్టపర్తి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. శ్రీనివాసులు, రామప్ప, రామకృష్ణ, ప్రసాద్, సాయిబాబు, గంగులప్ప, యల్లప్ప, కిష్టప్ప, జయచంద్రారెడ్డి, ఒగ్గేటి శ్రీనివాసులు, వెంకటనారాయణ, ఈదగొట్టు గోపాల్, ఆంజనేయులు, నారాయణప్ప, చలపతి ఆదినారాయణ, రమేశ్ తదితరులు వైసిపిలో చేరారు.. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజు నాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, షామీర్‌బాష, లక్ష్మీ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచి చిట్టి వేలు బాబా ఫక్రుద్దీన్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

In The Court of The Senior Civil Judge:Gooty
H.M.O.P. NO:90/2023
Between:
A.Gayatri ...**Petitioner**
v/s
A.Kalyan Babu ...**Respondant**
ప్రతివాదికి నోటీసు
To:
A.Kalyan Babu S/o Late Rajasekhar, Business, R/o Ganesh Nursery, Bathalapalli (V and M) Sri Sathya Sai Dist.
పై కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 02-04-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
G.SREEKANTH REDDY,
వాదితరుపు వకీలు, గుత్తి. సెల్:9440514024.

In The Court of The Prl. District Judge, Ananthapuramu
I.A.NO:182/2024 in O.S.NO:114/2017
Between:
P.Uttamma ...**Petitioner/Plaintiff**
And
Eeti Subbarayudu died by L.Rs
Eeti Lakshmi Narasu and others
...**Respondans/Defendants**
Notice To Respondan No:8,9 and 10
R8: E.T.Priyanka D/o E.T.Anjineyulu
R9: E.T.Jayasri D/o E.T.Anjineyulu
R10: E.T.Chaitanya Sri D/o E.T.Anjineyulu
All are R/at Gajjareddypalli Village, Kadiri Town, Sri Sathya Sai Dist.
పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తము 27-03-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
G.PADMAJA, Advocate
Ananthapuramu

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : PUTTAPARTHI
I.A. /2024 in I.A. 4/2023 in O.S. 80/2021
Between:
1.Shaik Shafiulla
2.Deshmuk Bashir Ahammad
...**Petitioners**
And
Deshmuk Sayyed Shamshoddin
...**Respondent**
To,
Deshmuk Sayyed Shamshoddin S/o Sayyad Deshmuk Nijamoddin, R/o Near Jamla masid, Kothacheruvu Village & Mandalam, Sri Sathya Sai District.
ఇందుమూలముగా ప్రతివాది అయిన Deshmuk Sayyed Shamshoddin S/o Sayyad Deshmuk Nijamoddin నీకు తెలియజేయడం ఏమనగా పై తెలిపిన వాదులు దావా మొత్తం రాబట్టుకొనుటకు నీపై ప్రిలిమనరీ డిక్రీ పొందినారు. నీపై ఫైనల డిక్రీ కొరకు అర్జీ దాఖలు చేసినారు. కనుక నీవు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ 01/04/2024వ తేది నాడు ఉదయం 10:30 ని॥లకుపై కోర్టు నందు హాజరు కావలెనని తెలియజేయడం అయినది. లేని యెడల నీ మీద పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ వారు నీ అబ్సెన్సులో కఠిన చర్యలు తీసుకొంటారు అని తెలియజేయడం అయినది
By order of the Junior Civil Judge Court, Puttaparthi
C.Venkataramanappa
M.Rajendra Prasad Reddy
Advocates, Puttaparthi

కోడూరు ఆర్‌బికెకు సున్నం వేసిన దృశ్యం

ఎట్టకేలకు సున్నం వేశారు..!

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - చిలమత్తూరు

'కోడ్ కూసిన రంగు మారలా?' అనే శీర్షికన శుక్రవారం ప్రజాశక్తి లో ప్రచురితం అయిన కథనానికి ఎన్నికల అధికారులు స్పందించారు. మండలంలోని అన్ని ఆర్‌బికెపై ఉన్న వైసిపి రంగులకు సున్నం వేయాలని ఆదేశించారు. దీంతో ఆయా సచివాలయ కార్యదర్శుళు ఆర్‌బికెలకు సున్నం వేయించారు. ఏ ప్రభుత్వ కార్యాలయంపై పార్టీ రంగులు బ్యానర్లు ఉన్నా ప్రజలు తమ దష్టికి తీసుకురావాలని ఎంపిడిఒ రాంకుమార్, ఇఒఆర్‌డి ఈశ్వరయ్య తెలిపారు.

పరిటాల శ్రీరామ్ అనుచరులు అరెస్టు

ప్రజాశక్తి - బత్తలపల్లి

ఈ నెల 4వ తేదీన మండల కేంద్రంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు బాహాబాహికి దిగి పలు వాహనాల అద్దాలను పగులగొట్టారు. అందులో ప్రయాణిస్తున్న జనాలను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ కేసులో పరిటాల శ్రీరామ్ వర్గీయులను ఆరుగురికి అదుపులోకి తీసుకుని ధర్మవరం కోర్టులో హాజరు పరచనునట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. బత్తలపల్లిలోని టీడీపీ కార్యాలయం ముందు సూరి వర్గీయులు కవ్వింపు చర్యలకు దిగడంతో ఇరువర్గాల మధ్య పర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో ఇరువర్గాలకు చెందిన దాదాపు 30 వాహనాలు ధ్వంసమయ్యాయి. పలువురు గాయపడ్డారు. ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇరువర్గాల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అందులో భాగంగా శ్రీరామ్ వర్గీయులు కిరణ్, మోహన్, నల్లప్ప, కాటమయ్య, నాగరాజులను శుక్రవారం అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిని ధర్మవరం కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఓబుళదేవర చెరువు : పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సిడిపిఒ వరలక్ష్మి, సూపర్‌వైజర్ విజయ్ కుమారి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తంగేడు కుంట పంచాయతీ గొల్లపల్లిలో పౌష్టిక ఆహార వారోత్సవాలను నిర్వహించారు ఈ సందర్భంగా పౌష్టికాహారాలు సంబంధించిన నిర్వహించిన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు వరలక్ష్మి, విజయభారతి, రత్నమ్మ, గంగులమ్మ, గంగాదేవి, అరుణమ్మ, లక్ష్మీనారాయణమ్మ, నాగరాణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ధర్మవరం టికెట్ జనసేనకు ఇవ్వాలి

'చిలకం' మధుసూదన్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిలకం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరంలో వైసీపీని గద్దెదించాలంటే జనసేనకే టికెట్ ఇవ్వాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్లగా ధర్మవరంలో వైసీపీ చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులను ఎదుర్కొంటూ పోరాటాలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సేవ్ ధర్మవరం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకున్నామన్నారు. ఇలాంటి పరిస్థితులలో ధర్మవరం టికెట్ టీడీపీ, బీజేపీకి కేటాయిస్తే ఒకరినొకరు ఓడించుకుంటారని అన్నారు. పైగా వైసీపీ వ్యతిరేక ఓట్లు చీలుతాయన్నారు. ధర్మవరంలో వైసీపీ గెలవడం మంచిదా అని ప్రశ్నించారు. ఈ విషయం రాష్ట్రంలో ఎవరినీ అడిగినా చెబుతారన్నారు. ధర్మవరం టికెట్ జనసేనపార్టీకి ఇస్తే టీడీపీ, బీజేపీ రెండు పార్టీలు తమకు సహకరిస్తారన్నారు. తాను టీడీపీ, బీజేపీలకు వ్యతిరేకం కాదన్నారు. కావున చంద్రబాబు, పురందేశ్వరి, పవన్ కల్యాణ్ ఆలోచించి ధర్మవరం టికెట్ జనసేనకు ఇవ్వాలని కోరారు అంతిమంగా పవన్‌కల్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని చిలకం మధుసూదన్‌రెడ్డి అన్నారు.

ఎన్నికల్లో మహిళా పోలీసుల పాత్ర కీలకం : డీఎస్పీ

మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఎన్నికలు సజావుగా జరిపించడంలో మహిళా పోలీసులు ప్రత్యేక పాత్ర వహించాలని ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై పట్టణంలోని గాంధీనగర్ మారుతి రాఘవేంద్రస్వామి కళ్యాణమండపంలో ధర్మవరం సబ్‌డివిజన్‌లోనిసచివాలయాల మహిళా పోలీసులకు వర్క్‌షాప్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, డీఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్క ఉద్యోగి నిజాయితీగా, నిబద్ధతగా పనిచేయాలన్నారు. వార్డులు, గ్రామాల్లో ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరిగినా, ఏవైనా చిన్నపాటి గొడవలకు కారణమయ్యే సమస్య ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని రావాలన్నారు. చిన్నపాటి సమస్యలే ఎన్నికల్లో రాజకీయ గొడవలకు దారితీస్తాయని చెప్పారు. అలాంటి వాటిని ముందుగానే మహిళా పోలీసులు గుర్తించాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే వారిపైన ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినా వారిపై సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరి సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశ డీఎస్పీతో పాటు వన్‌టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, టూటౌన్ సిఐ అశోక్ కుమార్, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, వార్డు, గ్రామాల సచివాలయాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

బికె. పార్థసారధి రాజకీయ ప్రస్థానం

ప్రజాశక్తి -పెనుకొండ

శ్రీసత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, హిందూపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బికె. పార్థసారధి రాజకీయ ప్రస్థానం

పేరు : బికె. పార్థసారధి
తండ్రి పేరు : బికె. సంజయ్య
వయస్సు: 59 సంవత్సరాలు
కులం : బిసి (కురుబ)
విద్యార్హత : బిఎ
చిరునామా : ఆర్. మరువపల్లి గ్రామం, రొద్దం మండలం, పెనుకొండ నియోజకవర్గం.

నిర్వహించిన పదవులు

1985-1991 వరకు టిడిపి మండల అధ్యక్షులుగా, 1993-1994 వరకు టిడిపి మండల అధ్యక్షులు, 1995-1999 వరకు జిల్లా పరిషత్ ఛైర్మన్, 1999-2004 వరకు హిందూపురం పార్లమెంటు సభ్యులు, 2005లో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, 2009లో పెనుకొండ శాసనసభ్యుడి, 2009 నుండి జిల్లా పార్టీ అధ్యక్షులు, 2014లో రెండవసారి పెనుకొండ శాసనసభ్యులు, 2017లో టిటిడి పాలకమండలి సభ్యులుగా పని చేశారు.

నేటి నుంచి కాటికోటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

బత్తలపల్లి : మండలంలోని సంజీవపురం సమీపంలో వెలసిన కాటికోటేశ్వరుని ఆలయంలో శనివారం నుంచి ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం రెడ్డివారి బోనాలు నిర్వహిస్తారన్నారు. 27వ తేదీ (బుధవారం) ముగ్గురు జీవగడ్డలో స్వామికి దూరు పూజలు నిర్వహిస్తామన్నారు.

నీటిని పొదుపు చేయండి

నీటిదినోత్సవాన్ని జరుపుకుంటున్న కాకతీయపాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ప్రతి ఒక్కరు నీటిని సంరక్షించి భూమిని కాపాడాలని కాకతీయ విద్యానికేతన్ కరస్పాండెంట్ శెట్టిపి నిర్మలా జయచంద్రారెడ్డి, డైరెక్టర్ పద్మ కోరారు. పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్లో శుక్రవారం అంతర్జాతీయ నీటి దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో ప్రముఖ నగరాల్లో నీరు లభ్యంకాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటిని వృథా చేయరాదని వారు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శెట్టిపి సూర్యప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా సూర్యపాఠశాలలో కూడా నీటి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రతి నీటిబొట్టును కాపాడాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని పాఠశాల హెచ్ఎం నరేంద్రబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారుతి, శీన, ప్రభావతి, జ్యోతి, హేమ, సుమియ, సునీత పాల్గొన్నారు.

రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

కలెక్టర్ అరుణ్ బాబు

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, తదితరులు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రసార మాధ్యమాలలో ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలిపారు. ఈ కమిటీ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు చెల్లింపు వార్తలను ఈ కమిటీ పర్యవేక్షిస్తుందని అన్నారు. మీడియా ఉల్లంఘనలను కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రిజిస్టర్ కాబడిన జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరపున ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి పొందుట కోసం నిర్ణీత నమూనాలో ప్రకటనల ప్రచారం చేయుటకు మూడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రిజిస్టర్ కాని రాజకీయ పార్టీలు ఇతర వ్యక్తులు వారి ప్రకటనలు ప్రచారం చేయుటకు ఏడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న రెండు రోజులు లోగా జిల్లా స్థాయి కమిటీ అనుమతి మంజూరు చేస్తుందన్నారు. వార్తా పత్రికలలో పోలింగ్ రోజు పోలింగ్ ముందు రోజు తప్పనిసరిగా మానిటరింగ్ కమిటీ నుంచి అనుమతి పొంది ప్రకటన ప్రకటించాల్సి ఉంటుందన్నారు. అన్ని రకాల టీవీ ఛానళ్లు, నెట్‌వర్క్‌లు, ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లు ఈ పరిధిలోకి వస్తాయన్నారు. అలాగే సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్, తదితర ఎలక్ట్రానిక్ మీడియా కూడా ఈ కమిటీ పరిధిలోకి వస్తాయని తెలిపారు. అలాగే సినిమా హాల్ లోను, ప్రైవేట్ ఎఫ్ఎం రేడియోలలో ఎలక్ట్రానిక్, పత్రికలోను ప్రచారం అయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా ముందస్తు అనుమతులు ధ్రువీకరణ పొందాల్సి ఉంటుందన్నారు. ఇవన్నీ కూడా ప్రసార మాధ్యమాలు గుర్తించాలని సూచించారు. ఎంసిఎంసి అనుమతి లేకుండా చేసే ప్రచారాలు ప్రకటనలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘనలుగా పరిగణించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు.

సొంత గూటికి వైసిపి కౌన్సిలర్

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని 20వ వార్డు వైసిపి కౌన్సిలర్ పరుశురాం స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ సమక్షంలో గత నెలలో టిడిపిలో చేరారు. నెల గడవక ముందే తిరిగి వైసిపిలోకి చేరారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఇన్‌చార్జ్ దీపిక, వైసిపి నాయకులు బాబురెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పరుశురాం మాట్లాడుతు తనను టిడిపి నాయకులు బలవంతంగా పార్టీలోకి చేర్చుకున్నారన్నారు. దీంతో పాటు బాలయ్య సొంత నిధులతో వార్డును అభివృద్ధి చేస్తారని మాయ మాటలు చెప్పి పార్టీలోకి చేర్చుకున్నారని ఆరోపించారు. అనంతరం తనను ఎవరు పట్టించు కోలేదన్నారు. దీంతో సొంత గూటికి వచ్చానన్నారు. ఒక సైనికుడిగా పార్టీ కోసం పని చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుభాష్ గాంధీ, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సింహ వాహనంపై ఖాద్రీశుడు



ప్రజాశక్తి కదిరి అర్బన్

ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం ఖాద్రీశుడు సింహవాహనంపై దర్శనమిచ్చాడు. ఉభయదారులు నరసింహయ్య భాగ్యమ్మ వ్యవహరించారు. శనివారం హనుమంతు వాహనంపై ఖాద్రీశుడు దర్శనమివ్వనున్నాడు. అందుకు ఉభయదారులుగా జొన్న వీరయ్య, జొన్న వీరశైవ కుటుంబ సభ్యులు పాల్గొననున్నారు. బ్రహ్మోత్సవాలకు హాజరవుతున్న వారికి నిత్య అన్నదానముతో పాటు తగిన సౌకర్యాలు కల్పించినట్లు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ వెండిదండి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

గోవా మద్యం పట్టివేత

బత్తలపల్లి : గోవాకు చెందిన మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిని తాడిమర్రి మండల పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. తాడిమర్రి ఎస్ఐ ఎం నాగ స్వామి తన సిబ్బందితో శుక్రవారం ఉదయం దాడితోట వద్ద గల అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా గోవా రాష్ట్రం నుండి లారీలో రు 1 .50 లక్షల విలువ చేసే మద్యం తరలిస్తున్న ముఠాను అరెస్టు చేసారు. వారి వద్ద నుండి 110 మ్యాన్షన్ హౌస్, విస్కీ, రమ్ బాటిళ్లను, మద్యం తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నారు ధర్మవరం టౌన్ కేతిరెడ్డి కాలనీకి చెందిన షాహిద్ ఖాన్, శింగనమల మండలం కొరివిపల్లికి చెందిన దూదేకుల కుల్లాయి స్వామి, మాలపాటి రవితేజ, ఈదుల ముష్టూరు సురేష్, లోచర్ల హరికష్ణ, కోటం దేవానంద్, వేటూరి రజిని కుమార్, మరి మేకులపల్లి గ్రామానికి చెందిన సురేష్, నీరుగంటి నాగరాజు అనే నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సూర్యనారాయణ, సత్యనారాయణరాజ్ , విష్ణు , చంద్ర శేఖర్ రెడ్డి, గణేష్ , అనిల్, ప్రకాష్ , యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో మామిడిచెట్లు దగ్ధం

పరిగి :పరిగి గ్రామానికి చెందిన రైతు బద్రీనాథ్ సాగుచేసిన మామిఇ చెట్లు అగ్నిప్రమాదంలో దగ్ధం అయ్యాయి. రైతు 15 ఏళ్లుగా పెంచిన మామిడి చెట్లకు దుండగులు గురువారం రాత్రి నిప్పు పెట్టారు. ఎన్నికల సమయంలో ఈ సంఘటన దుమారాన్ని లేపింది. పలు సోషల్ మీడియా వేదికల ద్వారా రైతు బద్రీనాథ్ ఆవేదన వ్యక్తం చేస్తున్న వీడియో వైరల్ అవ్వడంతో జిల్లా పోలీసు ఉన్నత అధికారులు ఈ సంఘటనపై ఆరా తీశారు.ఉదయం ఎస్ఐ సత్యనారాయణ పొలాన్ని పరిశీలించి వివరాలు సేకరించినట్లు రైతు తెలిపారు. ఈ సంఘటనపై బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు శివరామకృష్ణ మాట్లాడుతూ బాధిత రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ సమీపన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురికి గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలోని మండలానికి చెందిన రామాంజికి, పట్నం గ్రామానికి చెందిన సుధీర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. మరో వ్యక్తి సాగర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం

పుట్టపర్తి రూరల్ : అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ హరికుమార్ కుటుంబానికి పోలీసు శాఖ ఆర్థికసాయం అందజేసింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఆర్ డిఎస్‌పి విజయకుమార్, ఏవో సుజాత చేతుల మీదుగా హరికుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. శాఖ పరంగా రావలసిన రూ.1.25 లక్షల విలువైన చెక్కును మృతుని భార్య పద్మజకు అందజేశారు. శాఖా పరంగా రావలసిన ప్రయోజనాలను త్వరగా అందేలా చూస్తామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సరస్వతి, ఎఆర్ ఆర్ఐలు చంద్రశేఖర్, రవికుమార్, ట్రెజరర్ షౌకత్ వలి, పోలీసులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి చేయూత

ధర్మవరం టౌన్ : పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన షర్మిల అనే యువతి కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. రెండు కిడ్నీలు పాడైపోవడంతో డయాలసిస్ చేయించుకుంటూ 19 నెలలుగా జీవన పోరాటం సాగిస్తోంది. ప్రభుత్వ పెన్షన్ కూడా నెలవారి వైద్యానికి సరిపోవటం లేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఆ యువతి పరిస్థితిని స్థానికులు తారక్ చేత ట్రస్ట్ వారికి వివరించారు. దీంతో తారక్ చేయూత ట్రస్ట్ వ్యవస్థాపకులు రామాంజి స్పందించి దాత ఎర్రజోడు లోకేష్ దృష్టికి సమస్యను తీసుకెళ్లాడు. దీంతో స్పందించి దాత లోకేష్ షర్మిలా కుటుంబానికి మూడు వేల రూపాయలు విలువగల నిత్యావసర సరుకులతో పాటు ఐదు వేల రూపాయల నగదును అందజేశారు. దీంతో తారక్ చేయుట ట్రస్ట్ సభ్యులు షర్మిల ఇంటికి వెళ్లి వాటిని అందజేశారు. బాధిత కుటుంబీకులు దాత లోకేష్ కు, తారక్ చైత ట్రస్ట్‌కు కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకి, సహకార దర్శి రమేష్, ముత్యాలు, తుకారాం, వేణు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

తలుపుల : మండలంలోని ఉడమలకుర్తి పంచాయతీ సోమలవాండ్ల పల్లికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. గ్రామానికి చెందిన ఎద్దుల రమణ,కంచె గంగయ్య,ఆర్.గంగయ్యకు కదిరి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ టీడీపీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : మండల పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి గ్రామానికి చెందిన ఆవుటల భాస్కర్ రెడ్డి, ఆవుటాల రామ్ సుబ్బారెడ్డి,విష్ణు,శివారెడ్డి కుళ్లాయప్ప , నాగేంద్ర, ఓబులేసు తోపాటు మరికొన్ని కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, పల్లె వెంకటబుష్ణ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్లిరెడ్డి, సామకోటి ఆదినారాయణ, మాజీ సర్పంచి సాకే యశోద, లావణ్య గౌడ్, జయరాం, గోపాలపురం గంగాధర్, సయ్యద్ బాషా, సుబ్బారెడ్డి, ఎంపీపీ బాలు, సతీష్, సుధీర్‌తో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో భోజనం ప్యాకెట్లు పంపిణీ

ధర్మవరం టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 380 మంది రోగులకు, వారి సహాయకులకు శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో వైద్యుల చేత, సిస్టర్ల చేతుల మీదుగా భోజనపు ప్యాకెట్లను వాటర్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమం దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సేవా కార్యక్రమానికి బుట్రాపోతులయ్య కుమారుడు రామకృష్ణ దాతగా రావటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నజీర్, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలతో లబ్ధి

కదిరి టౌన్ : టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోదమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కదిరి పట్టణంలోని 28 వ వార్డులో ఆమె ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ టిడిపి అమలుచేసే మిని మేనిఫెస్టోలోనీ అంశాలను వివరిస్తూ సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాత శ్రీనివాసులు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేరుశనగ సాగుపై శిక్షణ

కదిరి టౌన్ : కదిరి డివిజన్ లోని రైతు భరోసా కేంద్రాల లో పనిచేస్తున్న గ్రామీణ వ్యవసాయ సహాయకులకు, మండల వ్యవసాయ అధికారులకు వేరుశనగలు అధిక దిగుబడులు సాధించడానికి ఆధునిక సాంకేతిక పద్ధతులు అనే అంశం మీద ఒకరోజు శిక్షణా కార్యక్రమం కదిరి వ్యవసాయ పరిశోధనాస్థానంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి సంపత్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్‌లో జిల్లా రైతాంగం వేరుశనగలో అధిక దిగుబడులు సాధించడానికి ఆచరించవలసిన నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కదిరి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు త్యనారాయణ తో పాటుగా 10 మండలాల వ్యవసాయ అధికారులు మరియు 10 మండలాల గ్రామీణ సహాయ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

తలుపుల : ఐఎఫ్‌సిఒ ఆధ్వర్యంలో మైక్రో లెండింగ్ లో భాగంగా తలుపుల మండలంలోని తూపల్లి గ్రామంలో 70 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అడ్మిన్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఐఎఫ్‌సిఒ రాష్ట్రంతో పాటు తెలంగాణ, ఒరిస్సా, కర్నాటక రాష్ట్రాలలో రైతుల, మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూతను అందిస్తోందన్నారు.

సంక్షేమం వైసీపీతోనే సాధ్యం : ఎమ్మెల్యే

పుట్టపర్తి క్రైమ్: అభివృద్ధి, సంక్షేమం వైసిపితోనే సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సాయంత్రం పట్టణంలోని సత్యమ్మ గుడి ప్రాంతం నుంచి పెద్ద బజారు వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఈ ఐదేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమం అభివృద్ధి గురించి వివరించే కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్లు శ్రీలక్ష్మీ నారాయణ రెడ్డి, తిప్పన్న, అహుడా వైస్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.